పేదలకు అందని వైద్యసేవలు

- పల్లె దవాఖానాలపై కొరవడిన పర్యవేక్షణ
- పట్టించుకోని అధికారులు
- అశోక్‌నగర్‌లో మధ్యాహ్నం తాళాలు
- అందుబాటులో లేని సిబ్బంది



అశోక్‌నగర్‌లో తాళం వేసి ఉన్న పల్లె దవాఖాన(ఫైల్)

ఖానాపురం: గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో హెల్త్ సబ్‌సెంటర్లు ఉండేవి. కానీ తెలంగాణ ప్రభుత్వం పల్లె దవాఖానాగా మార్చి వైద్యులను నియమించింది. ఏర్పాటు బాగానే ఉన్నప్పటికీ వైద్యాధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు సరైన వైద్యసేవలు అందడంలేదని ప్రజలు బాహాటంగానే ఆరోపిస్తున్నారు. ప్రతీ రోజు పల్లె దవాఖానాకు వైద్యాధికారితో పాటు ఏఎన్‌ఎం, హెల్త్ అసిస్టెంట్లు వెళ్లి ఉదయం నుంచి సాయంత్రం వరకు వైద్య సేవలందించాల్సి ఉంటుంది. కానీ ఉన్నతాధికారుల పట్టింపులేని కారణంగా ప్రజలకు సరైన వైద్యం అందడం లేదు. మండలంలోని అశోక్ నగర్–2, బుధరావుపేట, ఖానాపురం, కొత్తూరు, ధర్మారావుపేట, మంగళవారిపేట పల్లె దవాఖానాలు ఉన్నాయి. వీటిలో వైద్యులు, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్‌ఎంలు విధులు నిర్వహించాల్సి ఉంటుంది. ప్రతీ రోజు ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉండాల్సి ఉండగా పలు చోట్ల వైద్య సిబ్బంది తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఉదయాన్నే వచ్చి రక్త నమూనాలు సేకరించి ల్యాబ్‌లకు పంపాల్సి ఉంటుంది. మండలంలోని అశోక్‌నగర్ పల్లె దవాఖాల్లో ఈనెల 17న వైద్యాధికారులు, వైద్య సిబ్బంది లేక పోవడంతో ప్రజలు వెనక్కి వెళ్లిపోయారు. మధ్యాహ్న వేళలో సెంటర్లకు తాళాలు వేసి ఉన్నాయి. ఇవే సెంటర్లపై గతంలో ప్రజాప్రతినిధులు మండల సభలోనూ అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. అయినా వారిలో ప్రవర్తన మారడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. కొన్నిచోట్ల సమయపాలన పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పల్లె దవాఖానాలపై పర్యవేక్షణ కొరవడటంతోనే సిబ్బంది నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పల్లె దవాఖానాలపై పర్యవేక్షణ చేయాలని కోరుతున్నారు.

నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు

పల్లె దవాఖానాల్లో వైద్యాధికారులు, సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుంది. నిరంతరం గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించాలి. నిర్లక్ష్యం చేసిన వారిపై ఉన్నతాధికారులకు తెలియజేసి చర్యలు తీసుకుంటాం. ఇటీవల తాళాలు వేసి ఉన్న సంఘటన తన దృష్టికి వచ్చింది. ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నాం.

– భూపేష్, వైద్యుడు, ఖానాపురం

ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న ప్రభుత్వాలు


సదస్సులో మాట్లాడుతున్న మరింగంటి యాదగిరాచార్యులు

- సామాజిక, రాజకీయ, ఆర్థిక విశ్లేషకుడు ప్రొఫెసర్ మరింగంటి యాదగిరాచార్యులు

నర్సంపేట : అసెంబ్లీ టైగర్ మద్దికాయల ఓంకార్ ఆశయ సాధనలో భాగంగా మతోన్మాద బీజేపీ, అవినీతి బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలను తుదముట్టించాలని సామాజిక, రాజకీయ, ఆర్థిక విశ్లేషకుడు ప్రొఫెసర్ మరింగంటి యాదగిరాచార్యులు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పట్టణంలోని ఓంకార్ భవన్‌లో ఓంకార్ వర్ధంతి సందర్భంగా డివిజన్ కార్యదర్శి మహ్మద్ రాజాసాహెబ్ అధ్యక్షతన 'మనువాదం రాజ్యాంగం ఎన్నికల్లో మన కర్తవ్యం' అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరాచార్యులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే విధంగా ఉన్నాయన్నారు. ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి, నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గ ప్రజల చైతన్యానికి, అభివృద్ధికి ప్రతీక అసెంబ్లీ టైగర్ ఓంకార్ అన్నారు. పైపై మెరుగులతో అభివృద్ధి చేస్తున్నామని చెప్పుకునే నేతలు.. నర్సంపేట నియోజకవర్గంలోని పేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పించేందుకు ఎందుకు శ్రద్ధచూపడం లేదని ప్రశ్నించారు. నర్సంపేట ప్రాంతంలో 1.67 లక్షల ఎకరాల ప్రభుత్వ భూమిని పేదలకు పంచిన ఘనత ఓంకార్‌కే దక్కుతుందని తెలిపారు. సదస్సులో జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంభ బాబురావు, నాగెల్లి కొమురయ్య, వంగల రాగసుధ, యూపీఎస్‌ఎం రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న, డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, పార్టీ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి


ఖానాపురం: గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఖానాపురం: కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు అన్నారు. మండలంలోని దబ్బీరుపేటలో ఆదివారం ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాగానే హామీలను నెరవేరుస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు దేవేందర్‌రావు, రవి, రాజు, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం

నర్సంపేట : పట్టణంలోని 21, 23వార్డుల్లో కాంగ్రెస్ నాయకులు గడపగడపకు ఆరు పథకాలు కార్యక్రమంలో భాగంగా ఆదివారం క్లస్టర్ ఇన్‌చార్జ్ వేముల సాంబయ్య ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి పార్టీ పథకాలను ప్రజలకు వివరించారు. పట్టణంలోని శివాలయంలో దొంతి మాధవరెడ్డి గెలుపు కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి మాదాసి రవి, ఉపాధ్యక్షుడు వేముల సారంగంగౌడ్, మహిళా అధ్యక్షురాలు నూనె పద్మ, కార్యదర్శి గొర్రె నవీన్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు పీఏసీఎస్ చైర్మన్ రాజీనామా


రాజీనామా ప్రకటిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ చల్లా లింగారెడ్డి

గూడూరు: బీఆర్‌ఎస్ పార్టీకి తనతోపాటు బొల్లెపల్లి జీపీ పాలకవర్గం, బీఆర్‌ఎస్ గ్రామపార్టీ కార్యవర్గం మొత్తం రాజీనామా చేస్తున్నట్లు బొల్లెపల్లికి చెందిన సీనియర్ నాయకుడు, పీఏసీఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి ప్రకటించారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొంత కాలంగా ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ ప్రవర్తన తీరు నచ్చలేదన్నారు. ఆయన వల్ల తాను ఎంతో బాధపడుతున్నట్లు తెలిపారు. మరో వారం రోజుల్లో ఏ పార్టీలో చేరేది చెబుతానన్నారు.

కాంగ్రెస్ వైపు మొగ్గు?

ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ ప్రవర్తన నచ్చక పార్టీకి రాజీనామా చేసిన పీఏసీఎస్ చైర్మన్ మొదట్లో సీనియర్ నాయకుడిగా పేరు గాంచిన కాంగ్రెస్ పార్టీలో చేరుతామనే ప్రచారం జరుగుతుంది. పీఏసీఎస్ చైర్మన్, బొల్లెపల్లి గ్రామస్తులు మూకుమ్మడిగా బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేయడంతో పలువురు పార్టీ పరిస్థితిపై చర్చించుకుంటున్నారు.

చలివాగు ప్రాజెక్టు ప్రధాన కాల్వకు గండి

శాయంపేట : మండలంలోని జోగంపల్లి శివారు మధ్యతరహా చలివాగు ప్రాజెక్టు ప్రధాన కాల్వకు శనివారం రాత్రి గండి పడింది. గండి ద్వారా నీరు చలివాగులోకి ప్రవహించాయి. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులకు సమాచారం ఇవ్వగా, చలివాగు తూము షట్టర్ మూసి వేయించి నీటిని నిలుపుదల చేయించారు. ప్రాజెక్టు ద్వారా అధికారికంగా 3067 ఎకరాలకు సాగునీరు అందుతుండగా, మరో రెండు వేల ఎకరాలకు అనధికారికంగా సాగు నీరు అందుతోంది. ప్రధాన కాల్వ ద్వారా శాయంపేట, పరకాల, రేగొండ, మండలాలకు సాగునీరు అందుతుంది. కొత్తగా నిర్మించిన బ్రిడ్జి పక్కనే ప్రధాన కాల్వకు గత ఏడాది గండిపడగా, అధికారులు తాత్కాలిక మరమ్మతు పనులు చేపట్టారు. కాల్వ కుంగిపోవడంతో నీటిని తక్కువగా సరఫరా చేస్తున్నారు. చివరి ఆయకట్టుకు నీరు అందకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. పంటలు ఎండిపోకుండా సాగునీరు అందించాలని రైతులు కోరారు.

మృతదేహానికి నివాళి

శాయంపేట : మండలంలోని సూరంపేట, ప్రగతిసింగారం గ్రామాలకు చెందిన బత్తుల సమ్మయ్య, బోయిని సాదలయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందగా ఆదివారం ఎంపీపీ తిరుపతిరెడ్డి పరామర్శించారు. మృతుల భౌతిక కాయంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట సర్పంచ్‌లు రజితరఘుపతిరెడ్డి, సుమలత రమణారెడ్డి, సాంబయ్య, ఎంపీటీసీ రజిని, ఏఎంసీ వైస్ చైర్మన్ నందం, పీఏసీఎస్ డైరెక్టర్ జయపాల్‌రెడ్డి, ఉపసర్పంచ్ సుమన్, నాయకులు నాగరాజు, వేణు, ఇంద్రయ్య, సురేంద్రచారి ఉన్నారు.

బీఆర్‌ఎస్‌కు యువత మద్దతు

శాయంపేట : ముఖ్యమంత్రి కేసీఆర్ అందజేస్తున్న సంక్షేమ పథకాలతో యువత బీఆర్‌ఎస్ వైపే ఉన్నారని సర్పంచ్ చిట్టిరెడ్డి రాజీరెడ్డి అన్నారు. మండలంలోని పత్తిపాకలో యూత్ అధ్యక్షుడు పెండెల కిరణ్ అధ్యక్షతన ఆదివారం యువకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హాజరై ప్రసంగించారు. ఎమ్మెల్యే గండ్ర గెలుపు కోసం యువకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ అధ్యక్షుడు పసుల ప్రవీణ్, నాయకులు ఘంట శ్యాంసుందర్‌రెడ్డిపాల్గొన్నారు.

విశ్వకర్మ సభను విజయవంతం చేయాలి


కరపత్రం ఆవిష్కరిస్తున్న విశ్వబ్రాహ్మణ నాయకులు

చెన్నారావుపేట: నవంబర్ 5న హైదరాబాద్‌లోని ఉప్పల్‌లో జరిగే విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మహాసభను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బండ్లోజు నర్సింహాచారి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సభకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్‌కుమార్, కోశాధికారి సుధాకర్, సహాయ కార్యదర్శి చిట్టిమల్ల సదాశివుడు, మండల నాయకులు రుద్రమచారి, గ్రామ అధ్యక్షులు రాసమల్ల సతీష్, ప్రధాన కార్యదర్శి కాసుల వీరాచారి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ


బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న దొంతి


ఆర్థికసాయం అందిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

చెన్నారావుపేట: మండల కేంద్రానికి చెందిన తౌటి చేరాలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుమారులు కుమారస్వామి, సారంగంలను పరామర్శించారు. ఆయన వెంట వనపర్తి చేరాలు, నాయకులు ఉన్నారు.

ఆర్థికసాయం

చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన ఎడ్ల రమేష్ అనా రోగ్యంతో బాధపడుతున్నాడు. మండల కన్వీనర్, వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకులు ఆదివారం రూ. 10 వేల ఆర్థికసాయం అందించారు. ఆయన వెంట సర్పంచ్ కుండె మల్లయ్య, జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ రఫీ, మాజీ జెడ్పీటీసీ జున్నూతుల రాంరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ మాదాసి కుమారస్వామి, మండల కోఆప్షన్ సభ్యులు ఎంఏ గఫార్, గ్రామ శాఖ అధ్యక్షుడు సాంబయ్య, శ్రీధర్‌రెడ్డి, రాంబాబు, కృష్ణయ్య, మల్లయ్య, బన్ని, తదితరులు ఉన్నారు.

అమరుల సంస్మరణ సభలు నిర్వహించాలి


సంస్మరణ సభల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

నర్సంపేట : విప్లవ అమరవీరుల సంస్మరణ సభలు నవంబర్ 1 నుంచి 9 వరకు గ్రామాల్లో నిర్వహించాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి చిర్ర సూరి పిలుపునిచ్చారు. పట్టణంలో ఆదివారం అమరవీరుల సంస్మరణ సభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సూరి మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రధాని మోదీ, సీఎం కేసీఆర్ పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశారని, వచ్చే ఎన్నికల్లో వీరిని నిలదీయాలని కోరారు. ప్రజలు ఆత్మ గౌరవంతో బతకడానికి భూమి కావాలని చేపట్టిన ఉద్యమంలో వేలాది మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి అడ్డూరి రాజు, డివిజన్ నాయకులు అలవాల నరేష్, విప్లవ ప్రజా సంఘాల నాయకులు అల్లం నా రాయణ, మనోహర్, రాజేందర్, బ్రహ్మచారి, శేఖర్, రవి, కుమార్ పాల్గొన్నారు.

అభివృద్ధి చేశా.. ఆశీర్వదించండి

- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి


నర్సంపేట : సమావేశంలో మాట్లాడుతున్న పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట: నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేశా మళ్లీ ఆశీర్వదించాలని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి కోరారు. పట్టణంలోని 4, 5, 6, 16 వార్డుల్లో ఆదివారం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలోని సర్వాపురంలో గత ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ వచ్చిందన్నారు. గ్రామ పరిధిలో జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిని నిర్మించినట్లు చెప్పారు. కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్,కౌన్సిలర్లు, వార్డు అధ్యక్షులు, పట్టణ కమిటీ బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు. ఖానాపురం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపు కోసం వినూత్న రీతిలో ప్రచారం చేస్తూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు.

అభివృద్ధిని చూసి ఆదరించండి

ఖానాపురం: నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి మరోసారి ఆదరించాలని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం మనుబోతులగడ్డకు చెందిన కాంగ్రెస్ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోసం గ్రామాలకు వచ్చే వారి మాటలు నమ్మి మోసపోవద్దన్నారు.

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చేరికలు

నర్సంపేట: తెలంగాణ ప్రభుత్వం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ఎంతో మంది బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నారని పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం చెన్నారావుపేట మండలం అమృతండా నుంచి బీజేపీ, కాంగ్రెస్ పార్టీకి చెందిన పది కుటుంబాలు, గొల్లభామతండా నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన 30కుటుంబాలు, తోపనగడ్డతండాకు చెందిన 25మంది యువకులు పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేశారు.

యువత చూపంతా పెద్ది వైపే...


దుగ్గొండి: మాట్లాడుతున్న రాజ్‌కుమార్

దుగ్గొండి: నర్సంపేట నియోజకవర్గ యువత అంతా ఎమ్మెల్యే పెద్ది వైపే ఉన్నారని అభివృద్ధికే వారు పట్టం కడుతారని నియోజకవర్గ బీఆర్‌ఎస్ యూత్ కోఆర్డినేటర్ శానబోయిన రాజ్‌కుమార్ అన్నారు. మండలంలోని మైసంపల్లి, జాఫర్‌పల్లి, కేశవాపురం, రేబల్లె గ్రామాలలో బీఆర్‌ఎస్ యూత్ మీట్ కార్యక్రమాలు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి చేయకుండా గ్రామాల్లో తిరుగుతూ విజన్ లేకుండా ఓటు అడిగే వారిని నిలదీయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పార్టీ హామీలు నమ్మొద్దు


బీజేపీలో చేరిన కార్యకర్తలతో హుస్సేన్‌నాయక్

గూడూరు: నియంతపాలన కొనసాగించిన సీఎం కేసీఆర్ మాటలు, హామీలు నమ్మరాదని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి జాటోతు హుస్సేన్‌నాయక్ అన్నారు. పల్లె పల్లెకు బీజేపీ.. ఇంటింటికీ హుస్సేన్‌నాయక్ 3వ విడత ప్రజా ఆశీర్వాద యాత్ర ఆదివారం మండలంలోని పొనుగోడు, చిర్రకుంటతండ, మచ్చర్ల గ్రామాలలో సాగింది. ఈసందర్భంగా హుస్సేన్ నాయక్ ప్రజల సమస్యలను అడిగి తెల్సుకున్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీదే అధికారం అన్నారు. తనకు ఓటేసి గెలిపించాలన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పలు పార్టీలకు చెందిన 100మంది బీజేపీలో చేరారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ నాయిని ధార్మరెడ్డి, మండల అధ్యక్షుడు మోతీలాల్‌నాయక్, మేరెడ్డి సురేందర్, మేరుగు మల్లయ్యగౌడ్, సమ్మెట సుధాకర్‌గౌడ్, చీకటి కిరణ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలోకి చేరికలు

మహబూబాబాద్ రూరల్: మండలంలోని వేమునూరు, ఉత్తర తండా గ్రామాల నుంచి పలువురు బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి జాటోతు హుస్సేన్ నాయక్ సమక్షంలో భారతీయ జనతా పార్టీలో ఆదివారం చేరారు. కార్యక్రమంలో పార్టీ మానుకోట రూరల్ మండల అధ్యక్షుడు పసుపులేటి నవీన్ నాయుడు, మండల కోఆర్డినేటర్, మాజీ ఎంపీటీసీ దారావత్ శ్రీను, యూత్ సంఘం నాయకులు అశోక్, రాజ్ కుమార్, శశి వర్ధన్, రవీందర్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

దామెర: బీఆర్‌ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు గండు రాము కోరారు. మండల కేంద్రంలో ఆదివారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చేసిన అభివృద్ధి పనులను గడపగడపకు వివరిస్తూ, లక్ష ఓట్ల మెజారిటీ వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని వెల్లడించారు. సమావేశంలో గ్రామ అధ్యక్షుడు బత్తిని చిన్నరాజు, మండల రైతుబంధు కోఆర్డినేటర్ బిల్లా రమణారెడ్డి, గ్రామ ప్రధాన కార్యదర్శి వేల్పుల ప్రసాద్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు పోలం కృపాకర్‌రెడ్డి, ఎంపీపీ శంకర్, వైస్ ఎంపీపీ జాకిర్‌అలీ, దళిత బంధు మండల చైర్మన్ గరిగె కృష్ణమూర్తి, మండల సమన్వ కమిటీ సభ్యులు శంకర్, మల్లయ్య, కమలాకర్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

విరాళం అందజేత



వర్ధన్నపేట: పట్టణ కేంద్రంలోని భారతీయ నాటక కళా సమితి రానున్న శివరాత్రికి 50 వసంతాలు పూర్తి చేసుకుంటుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కమిటీ సభ్యులు ఘనంగా ఉత్సవాలు నిర్వహించాలని ప్రయత్నాలు చేస్తున్నది. ఇందులో భాగంగా ఆదివారం కమిటీ సభ్యులు ఈగ మల్లేశంను కలువగా రూ. 100116లు ఆర్థికసాయం అందజేశారు. కళాసమితి సభ్యులు ఈగ సాంబయ్య, మాశెట్టి సోమయ్య, మహ్మద్ అప్సర్, సిలువేరు కుమారస్వామి, తమ్మల యాకయ్య, పెద్దూరు సంజీవరావు, సమ్మెట శ్రీనివాస్, భాస్కరాచారి తదితరులు ఉన్నారు.

యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నరేష్



దుగ్గొండి: నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మండలంలోని నాచినపల్లికి చెందిన పాదిల నరేష్ నియమితులయ్యారు. ఈమేరకు నరేష్‌కు నియామక పత్రాన్ని మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గిర్నిబావిలో ఆదివారం అందించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాసరెడ్డి, ఎర్రల్ల బాబు, వేముల ఇంద్రదేవ్, చెన్నూరి కిరణ్‌రెడ్డి, మట్ట చిన్న రమేష్, నరిగే ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

ఫంక్షన్ హాల్ ప్రారంభం

ఖానాపురం: మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన రెడ్డి పెద్ద రంగారెడ్డి గార్డెన్ ఫంక్షన్ హాల్‌ను ఆదివారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులోకి ఫంక్షన్ హాల్‌ను తీసుకురావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ అభ్యర్థికి టీఎమ్మార్పీఎస్ మద్దతు

దుగ్గొండి: నర్సంపేట ఎమ్మెల్యేగా బీఆర్‌ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి కి టీఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని ఆ సంఘం జిల్లా నాయకుడు మైస శోభన్ పిలుపునిచ్చారు. మండలంలోని తిమ్మంపేట, దేశాయిపల్లి గ్రామాల్లో దళిత కాలనీలలో ఆదివారం నిర్వహించిన సమావేశాలలో మైస శోభన్, బీఆర్‌ఎస్ ఎస్సీ సెల్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోర్కటి రాజుకుమార్ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మండల ప్రచార కార్యదర్శి మంద అనిల్, ఆరెపల్లి బాబు, మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

పెద్దిని అధిక మెజార్టీతో గెలిపించాలి



చెన్నారావుపేట: ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని బోజెర్వు క్లస్టర్ బాధ్యులు బాల్నె వెంకన్న, ఎన్నికల ఇన్‌చార్జ్ రాయిడి రవీందర్‌రెడ్డిలు అన్నారు. మండలంలోని బోజెర్వు, తోపనగడ్డ తండా, రాజీవ్‌నగర్ కాలనీలో ఆదివారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో యూత్ మండల ఇన్‌చార్జ్ కంది కృష్ణచైతన్యరెడ్డి, జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ రఫీ, ఎంపీటీసీ శ్రీను, జురాంరెడ్డి, మజ్జిగ రాంబాబు, సర్పంచ్ గణేష్, తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌లో పలు పార్టీల నాయకుల చేరిక



గూడూరు: గూడూరు గ్రామ పంచాయతీ పరిధిలోని కలకత్తతండా, కేశ్యతండాకు చెందిన పలు కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరాయి. బీఆర్‌ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన వాంకుడోతు సోమన్న, ధారావత్ గోల్య, శ్రీనివాస శంకర్, దుద్య, సురేష్‌లతోపాటు పలు కుటుంబాల సభ్యులు రాజీనామా చేసి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బీరం శ్రీపాల్‌రెడ్డి, ఉప సర్పంచ్ శివరాత్రి సంపత్, చంటి స్వామి, మండల మల్లేష్, కన్నబోయిన వెంకన్న, సమ్మెట శ్రీని వాస్‌గౌడ్, ఎలమందల శ్రీనివాస్, రసూ ల్, రాసమల్ల యాకయ్య పాల్గొన్నారు.